విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ జూన్ ౨౨ వ తేది ౧౯౩౬ సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ } త్రూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. { సంచిక ౧౩

శా. శ. ౧౮౫౮ శ్రీ ధాత సం॥ ఆషాఢ శు ౩ సోమవారము. ౧౭ అమర్దాదు ౧౩౪౫ ఫ.

పంచదార పరిశ్రమ

——పి. వి. రమణారావుగారు

బి. యస్సి. (ఆనర్సు) టెక్నాలజీ

రెండవ ఆధ్యాయము

సంరక్షణ సుంకముల ఫలితములు

చక్కెర ఫ్యాక్టరీల విజృంభణ

ప్రొటెక్షనురాగానే ఫ్యాక్టరీలు కుప్పలు ...ారంభించినవి. అడవులన్నియు పా...లైనవి. జమీందారులు, కంపెనీ...లేసి ఫ్యాక్టరీలను స్థాపించిరి. ఈ...కపూర్వము మన ఇండియాలో ...క్టరీలకన్న హెచ్చు లేకుండెను. ...౧౬౦ ఫ్యాక్టరీల వరకు గలవు. ...౬౩లక్షల ఎకరములభూమి చెరకుపం...గుబడియగుచున్నది. దానివలన సంవ...త్సరమునకు ఎంతలేదన్నను సరాసరిన ౫కోట్ల ౫౬లక్షల టన్నుల చెరకు పండుచున్నది. సరాసరిన ఒక్కొక్క ఫ్యాక్టరీ ౬౦౦టన్నుల చెరకును రోజునకు గానుగాడుచున్నది.

సుమారు ౭౦౦౦౦ మందికి పని దొరకినది ప్రజలు ఈపరిశ్రమాభివృద్ధికై ౨౦కోట్లరూపాయలు వెచ్చించిరి. ౧౫౦లక్షల వ్యవసాయదారులు బాగుపడిరి.

ఈదిగువ పట్టికలను "ఇండియన్ ట్రేడు జర్నలు"లో నుంచి ఇచ్చుట చదువరులనిమిత్తమై పొందుపరచితిని. దీనిని పరిశీలించిన అంతయు బోధపడును, మనఇండియాలోని వేర్వేరురాష్ట్రములలో ఎన్ని ఫ్యాక్టరీలు లేచినవి, ఎంత పంచదార తయారగుచున్నది-. దీనిచే తెలియనగును.

౧౯౩౩—౩౪లో తయారైన పంచదార

రాష్ట్రము	మొత్తము ఫ్యాక్టరీలు	గానుగాడిన చెరకు (టన్నులు)	తయారైన పంచదార (టన్నులు)
సంయుక్త రాష్ట్రము	౫౯	౨౯౬౪౬౨౩	౨౬౯౬౨౯
బీహారు. ఒరిస్సా	౩౩	౧౬౭౨౪౭౧	౧౩౯౯౫౪
మదరాసు	౪	౭౯౨౪౪	౪౪౦౨
బొంబాయి	౪	౧౦౩౧౦౫౪	౧౧౬౫౭
బర్మా	౧	౬౪౫౦౯	౧౧౬౫౭
బెంగాలు	౨	౪౬౬౫౫	౫౯౦౪
పంజాబు	౫	౪౬౯౦౧	౩౩౯౫
స్వదేశ సంస్థానములు	౪	౧౧౬౫౦౦	౧౦౦౩౨
మొత్తం	౧౧౨	౫౧౫౪౩౪౩	౪౫౯౯౩౭

౧౯౩౪—౩౫ లో ఫలితము ఇట్లుండునని నిర్ణయింపబడినది.

రాష్ట్రము	మొత్తము ఫ్యాక్టరీలు	గానుగాడిన చెరకు (టన్నులు)	తయారైన పంచదార (టన్నులు)
సంయుక్తరాష్ట్రము	౬౭	౩౪౯౦౦౦౦	౩౦౦ ౦౦౦
బీహారు, ఒరిస్సా	౩౫	౨౧౫౦ ౦౦౦	౧౭౫ ౦౦౦
మదరాసు	౧౦	౨౩౦ ౦౦౦	౨౦౦౦౦
బొంబాయి	౬	౧౯౫ ౦౦౦	౧౯ ౦౦౦
బర్మా	౩	౧౭౫ ౦౦౦	౧౬ ౦౦౦
బెంగాలు	౬	౧౪౦౦౦౦	౧౧౦౦౦
పంజాబు	౮	౧ ౦౦౦౦౦	౮ ౦౦౦
దేశీయ సంస్థానములు	౮	౩౬౦౦౦౦	౩౬ ౦౦౦
మొత్తము	౧౪౨	౬౭౫౦ ౦౦౦	౫౯౪ ౦౦౦

దేశములో చెఱకు ఉపయోగ విధములు

పైనుదహరింపబడినది ఒక్క ఫ్యాక్టరీపంచదార మాత్రమే. దీనికి సాయము కొంత చెరకు ఉత్తగనే తినుటకు వాడుచున్నారు. ఉత్తర హిందూస్థానములో "గుల్" అనియు దక్షిణమున "బెల్లము"నియు వాడబడు పదార్థమునకుగాను కొంత చెరకు వాడబడుచున్నది. ఖాండ్ సారాపద్ధతిలో తయారగు "రాబు" మొదలగువాటికి మరికొంత వాడబడుచున్నది. ఇట్లు మనఇండియాలో తయారగు చెరకంతయు వివిధముల నుపయోగపడుచున్నది. ౧౯౩౨—౩౩సం॥లో పండిన చెరకు యీవిధముగా విభజింపబడినది.

	౧౯౩౧—౩౨	౧౯౩౨—౩౩
ఇండియాలో సాగుబడియగు భూమి	౩, ౦౭౬, ౦౦౦ ఎకరములు	౩, ౩౨౧ ౦౦౦ ఎకరములు
పండిన చెరకు	౪౭, ౩౧౬ ౦౦౧ టన్నులు	౫౦ ౦౦౦ ౦౦౦ టన్నులు
ఎకరముపంట	౧౪ టన్నులు	౧౫ టన్నులు
ఫ్యాక్టరీలకు చెరకు	౧ ౩౭౩ ౦౦౦ టన్నులు	౩ ౩౫౦ ౦౦౦ టన్నులు
గుడుకు చెరకు	౨౯ ౭౭౧ ౦౦౦ ,,	౩౪ ౪౯౫ ౦౦౦ ,,
ఖాండ్ సారీచెరకు	౫ ౦౦౦ ౦౦౦ ,,	౫ ౫౦౦ ౦౦౦ ,,
తినుటకు చెరకు	౫ ౪౦౦ ౦౦౦ ,,	౫ ౫౦౦ ౦౦౦ ,,

చక్కెర పరిశ్రమాభివృద్ధి వేగము

ప్రొటెక్షను వచ్చినతరువాత మనపరిశ్రమ అతిశీఘ్రముగా నాలుగువైపుల అలముకొన్నదని చెప్పబడినది. మొదట మన ప్రభుత్వమువారు ౧౫ సం॥రములలో ఈపరిశ్రమ స్థిరముగా నెలకొల్పబడి ఇండియా తనకు కావలసిన చక్కెరనంతయు తానే తయారుచేసుకొనగలదని తలంచిరి. కాని ఈ ౩-౪ సం॥రముల లోపుననే ఆమార్పంతయు కలిగినది. దేశమిప్పుడు స్వహస్తపూరితమైయున్నది. తనబిడ్డలు ఇతరదేశములకు భిక్షాటనకు పోనక్కరలేనట్లు చేసినది. ఈదిగువపట్టికను చూచినచో బోధపడును.

సంవత్సరము	దేశములో తయారగు పంచదార (టన్నులు)	దేశమున వాడబడు పంచదార (టన్నులు)
౧౯౨౯-౩౦	౩౧౯౯౧౭	౧౩౨౪౯౭౩
౧౯౩౦-౩౧	౩౫౧౬౫౦	౧౨౧౫౫౭౫
౧౯౩౧-౩౨	౪౮౭౧౨౦	౯౭౨౫౪౦
౧౯౩౨-౩౩	౬౫౬౦౦౦	౯౨౭౦౯౫
౧౯౩౩-౩౪	౧౦౦౦ ౦౦౦	౯౪౦ ౦౦౦
౧౯౩౪-౩౫	౧౧౫౦ ౦౦౦	౧౦౦౦ ౦౦౦

క్రొత్త ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశము

ఫ్యాక్టరీలింకను బయలుదేరుచునేయున్నవి. ఇంక ఫ్యాక్టరీలకు చోటులేదనియు ఇప్పటికేదేశమునకు నలయు పంచదారయంతయు తయారగుచున్నదనియు. అందుచే మరియు ఫ్యాక్టరీలు బయలుదేరిన పంచదార నిలిచయుండిపోయి చాలనష్టము గలుగుననియు కొంతమంది భయపడుచున్నారు. ఇంతకుముందు ఇట్లే జనుపనార ఫ్యాక్టరీలకు చాలనష్టము కలుగుటచే అగతి దీనికికూడ పట్టునేమోయని భయము. కాని మరొకపక్షమువారి యభిప్రాయమేమనిన ఇదివరకు చాలమంది హిందువులు ఈపంచదార ఎముకలపొడితో తయారగుననియు అందుచేవారి మతమునకు ద్వేషమనియు పంచదారను వాడక బెల్లమునే వాడుచున్నారు. ఇప్పటికిని చాలమందికి సంశయమేగలదు. ఈనూతన పంచదారయంతయు (రసాయన ద్రవ్యములతో) కెమికల్సుతో తయారుచేయబడినదేకాని ఎంతమాత్రము ఎముకల సంబంధమైనదికాదు. ఇదివరకు కొన్ని "రిఫైనరీసు"లో చెరకు రసములోనుండు మురికిని తీసివేయు నిమిత్తమై ఎముకల బొగ్గుపొడితో నింపిన పీపాలలోనుండివడబోయుచుండిరి. ఇట్టి ఫ్యాక్టరీలు మనఇండియాలో ౨-౩ కన్న ఎక్కువలేవు. అందులో చామర్లకోట ప్యారీకంపెనీవారి ఫ్యాక్టరీ ఒకటి. కాని ఇప్పుడు తయారగు పంచదారయంతయు, సున్నపునీరు, గంధక వాయుపదార్థము, బొగ్గుపులుసు గాలి మొదలైనవాటితో శుభ్రపరచి తెల్లగా తయారుచేయబడినది. ఈసంగతి చాలమంది చే నక్కాణింపబడినది. ఇట్లు బోధించుటచే చాలమందికి నమ్మకముగలిగి బెల్లము బదులు పంచదారను వాడుట మొదలుపెట్టిరి. అంతేకాక నాగరికత ఎక్కువ యగుచున్నకొలది షోకులుకూడ పెరుగుచున్నవి దానితోపాటు పరిశుభ్రత, స్వచ్ఛమైన వస్తువులను వాడుటకూడ చాలవరకు పెరిగినది. ఇందుకు సాయము జనసంఖ్యకూడ పెరుగుచునేయున్నది, కాని తగ్గుటలేదు. ఇప్పటి జనసంఖ్య ౩౭ కోట్లనియు, ౧౯౪౦ సం॥వకు తప్పక ౪౦ కోట్లవరకు పెరుగుననియు తెలుపబడినది. ఈకారణములవల్ల పంచదారవాడుక ఎక్కువై బెల్లమువాడుకతగ్గనారంభించినది. ఇదివరకు పంచదార తక్కువగా వాడబడుచుండుటచేతను, తక్కువగా త

౧౦ వ పేజి చూడుడు

నందగిరి తైతక్కలు

ఒక తెలంగా

నందగిరి వెంకటరావుగారు అహమ్మదాబాదు ఇటీవల "ప్రభాతము" పత్రికలో భావోద్రిక్తులై, సాహసించి పరిహాసముపై గోలకొండ పత్రికలోని ఒక సంపాదకీయమును గూర్చి యేవేవో కొన్ని విషయములు సరియు సందర్భము లేక వ్రాసిరి. దానికింతవరకు పత్రికాధిపతులే జవాబిత్తురేమో అని తలచియుంటిని. కాని నాకు ఆవ్యాసము లెక్కపెట్టనేలేని తోచినది. అందుచే నాకు కలిగిన భిన్నాభిప్రాయములను సంగ్రహముగా తెలుపుకొందును.

వేంకట్రావుగారు గోలకొండపత్రిక వారి సంపాదకీయమును [illegible] చేసికొనినట్లు లేదు. మరియు వారి [illegible] చదివినట్లు లేదు. అందు నేత [illegible] గోలకొండ పత్రికవారికి "గోల" నాతో [illegible] "[illegible]" బాగా స్ఫురించినది [illegible] కలిగినట్లున్నది. అందుచేతనే వారికి "కృష్ణకు [illegible]" అదే "పుడుము"తో [illegible] వ్రాయగా, వారికి "యేమొచ్చింది"

ముఖ్యవిషయమేమనగా నిజాం రాష్ట్రములో ఆంధ్రజిల్లాల భాగమును పూర్వమునుండియు వాడుకవచ్చిన "తెలంగాణా" అను పేరుచే వాడుకొనిన బాగుండునా లేక క్రొత్తగా శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సొంతముగా నామకరణముచేసిన "కాకతీయసీమ" అనివాడిన బాగుండునా? అనునది చర్చనీయాంశము. ఒకరొకరికి ఒక్కొక్కభావము స్ఫురించును. అదితప్పు అగుగాక. అంతమాత్రమునకే నంద గిరిగారు ఆగ్రహోదగ్రులై కాకతీయ సామ్రాజ్యమును కొంతకాలము నేలినట్టివారిగాడు పదభ్రష్టులైనతర్వాత తనకులమువారితో "నేనె వ్వరనుకొన్నారు. నేను పెదతాత మరదమహారాజును, కవడ్డాల్" అన్నట్లుగా కాకతీయమహాసామ్రాజ్య పునః ప్రతిష్ఠాపనాచార్య బిరుదమువహించుటకై అవతరించినారా యన్నట్లు ఈనందగిరిగారి కెందులకో యింత ఝంఝాటము తెలియరాకున్నది.

నందగిరి వేంకట్రావుగారు గోలకొండవారి సంపాదకీయాన్ని రెండుభాగాలు, చేసినారు. మొదటిభాగము అనగా "తెలంగాణా" శబ్దం కాకతీయులకన్న పూర్వమునదన్న విషయములో, వారికంతపట్టుదల లేకున్నను, వారికి "కాకతీయం"లో కత్తులు, కటారులు, "కృంగిపోతోన్న ప్రాణాలను పైకిలేపే" అమృతధారలు, సకలరోగ సంజీవినీలు కండ్లకు మిరుమిట్లు కొలిపె చకచకలు గోచరించినవి. ఒకశబ్దములో బందోబస్తు గోట్టాలు, రాళ్లు. వీరికిలేనం ఇంకొకశబ్దములో భజాయీలు, మోర్చాలు, ఫిరంగులు. ఉద్ధృతము వీరికి కనిపించుట చాలయాశ్చర్యకరమగు విషయమే. అయితే కాకతీయులచరిత్రలు రెండుమూడు ఇటీవల బయలు దేరినను వీరు వానిస్వరూపమైన చూచినారా అని ప్రశ్నించుచున్నాను. ప్రతాపరుద్రుడు వగైరాలు "ఢిల్లీ తురుష్క సైన్యాల్ని అల్లా అల్లా అంటూ ప్రణాలువిడిచేటట్లు తరిమి"రి అనిసెలవిచ్చినారు. తుదకేమయ్యెను? ఎంత సంతాపకరమైనను నిజముచెప్పవలెను కాన ప్రతాపరుద్రుడు అదే "అల్లా అల్లా" సైన్యముచే ఖైదీయయ్యెను. అట్టిచో వీరికాపేరులో భైరవతాండవము చేయునంతటి శక్తియెట్లు కనబడె

రో. అస్సలు కాకతీయశబ్దానికి ఆంధ్రదేశ చరిత్రకారులంతా వ్యుత్పత్తిచెప్పలేక తంటాలుపడుచున్నారు. స్వతః సామర్థ్యముండిన వారికి [illegible] ఉద్రేకము కలిగించుకొను ఇంజక్షను [illegible] ఉండవు.

"[illegible] శ్రీపాదగారు నడాపులకి దాస్యంచే [illegible] తెమ్మ [illegible] ఆయిపోయిన [illegible] ౭౦ లక్షల ఆంధ్రులకి కొంతవరకైనా తమపూర్వపు దౌన్నత్యం జ్ఞాపకం వస్తుందికదా అని యీ [illegible] కాకతీయసీమ అన్నారు" అని నందగిరి గారి శ్రీముఖము. శ్రీపాదవారు యెవరిచె నడాపులకు దాస్యంచేసినారో [illegible] గ్రహచారం ఎందుకు [illegible] తెలియక అడుగుచున్నాను. లేక ౭౦ లక్షల ఆంధ్రులే చెడాపులకు దాస్యముచేయుచున్నారని దూ[ర]న్యాయము చెయుదనా ఆ [illegible] ఎవరిచెడాపులకో తెలియకున్నది భారతీయులంతా నవాపులకే దాస్యం చేయుచుండినప్పుడు మనను ఈనందగిరిగారి వాక్యాంజనులో ఎవరకన్యాయము చేసినను తప్పలేదు వ్రాయువారికి [illegible] అరను చేసుకొనువారి [illegible] చేయున్నట్లున్నది బౌద్ధకవిత్వ రహస్యమంతా.

నందగిరిగారి రెండవభాగ విమర్శనములో ఆంధ్రశబ్దాన్నిగురించి, మహాసభనుగురించి కొన్ని అపోహాలు పడినట్లున్నది. బ్రిటిషాంధ్రులకు నిజాంఆంధ్రులకు ఏమిన్ని సంబంధములేదని తెలుపటానికి తెలంగాణ మహాసభ అనుదుఅని గోలకొండ తెండవ ఫర్మానాఅట. ఈభావము గోలకొండ సంపాదకీయములో కనబడదు. మరియు నందగిరిగారు తమాషాతర్కాలకు దిగి నిజాంప్రభుత్వంవారుచేయని ఆజ్ఞలను, నిజామాంధ్రులకు లేని తలంపులను తమ మేధాకుహరమునుండి బయలుపరచుచున్నారు. "తాము ఆంధ్రులనికూడా జ్ఞాపకంఉండకండా తెలంగాలు"అన్నారట ప్రభుత్వంవారు. "కుచ్చుటోపి, లాగు, షరువాని మీదుస్తులు అన్నా"రట ఎక్కడ [illegible] గన్తినిచూడలేదు. జనులెవ్వరో కొందరు కుచ్చుటోపీ,లాగు, షరువానీ వేసుకొనిన అది ప్రభుత్వనేరమా. నందగిరిగారి దివ్యదృష్టికి శ్రీపాదవారినడకలో, మాటలలో, వ్రాతలలో, వేషములో సరిపూర్ణాంధ్రత్వము గోచరించినది. మరియు కుచ్చుటోపీలో షర్వానీలో లాగులో అనాంధ్రత్వము కనిపించింది. అయితే నందగిరిగారు ఎటువంటివారో అని నేను వారినిచూడనందున నొకమిత్రునికివ్రాసి తెలిసికొనగా అతడు వర్ణించినవర్ణన ఉన్నదున్నట్లుగా నావలెనేవారిని చూడనివారి వినోదార్థమై వర్ణించుచున్నాను.

"నందగిరి వేంకటరావుగారు ఆంగ్లోయిండియను ఫ్యాషనులోనుందురు. క్రాపు అందముగాదువ్వుతారు. మూతి గడ్డమునున్నగా దినము మార్చి దినమం గొరుగుతారు వారుధరించు రంగురంగుల నెక్టైలు, కోటు, పంట్లోను, బూటులు వగైరాలు నిన్నటివ్యాధిను సెషమరకములో చేరినవైయున్నవి."

నందగిరిగారి దుస్తులకు నిజాంసర్కారునా రు ఆజ్ఞలేవియ్యలేదో. హిందువులకేకాదు తుదకు మహమ్మదీయులకును దేమంతటను తుర్కి కుచ్చుటోపి, లాగు, షర్వానీవేసి తీరవలసినదని ఫర్మానాద్వారాగాని, గష్తీలద్వారాగాని, యే యితరహుకుములవల్లగాని,తుదకు పెద్ద"గోల" పెట్టియైన ఆజ్ఞాపించలేదుకదా!

"మీ ముల్కీ-జబాన్ ఉర్దూ" అని ప్రభుత్వమువారెన్నడును అనలేదు. నందగిరిగారికి ముల్కీ-జబాన్ యొక్క నిరూపణమే తెలియదు తెలుసుకొందురుగాక.

కాకతీయదినంచేయుటకు తంటాలుపెట్టినందున ప్రతాపరుద్రీయ నాటకమాడుట కనుమతించనందున నిజాంప్రభుత్వము వారు తప్పుచేసినవారేయగుదురు. కాని నందగిరిగారిని విచారించునదేమన, బ్రిటిషాంధ్రభాగములో "రామరాజు" నాటకమును, "రోషనారా" నాటకమును ఎందుకు ప్రదర్శింపనీయలేదు కావున ఏదోయొకటి రెండు అంశములను బట్టుకొని బాలవిభీషికలాడుట వ్యర్థప్రలాపమే యగును.

ఇంక రెండువాక్యాలకు సమాధానమిచ్చి ముగింతును. "బ్రిటిషాంధ్రులు మేము ఒక్కటేఆని చెప్పటానికి సాహసంలేదు" అని సెలవిచ్చినారు. ఇంతమాత్రము అనుటకు నందగిరిగారికున్నంత సాహసం వెట్టిచాకిరీ చేయు వెట్టివానికికూడా కలదు. ఈమాటఅనిన చంపుదుము, హింసింతుముఅని నిజాంప్రభుత్వము వారు ప్రకటించలేదు. కానిమేము ఈరాష్ట్రాంధ్రభాగాలను విడదీసి బ్రిటిషాంధ్రజిల్లాలలో కలుపుదుముఅని చెప్పుటకు నావంటివారికి మాత్రము సాహసము లేదు నందగిరిగారి అభిప్రాయము కూడ అట్లులేదు గోలకొండవారుఎన్నడును ఎందును "ఆంధ్ర" శబ్దమునకు ద్వేషముచూపలేదు "బ్రిటిషాంధ్రులతో నిజామాంధ్రులు సంబంధము వదలుకొనుడు" అని క్రొత్తగోలగాని ప్రాత గోలగాని పెట్టలేదు. సంబంధబాంధవ్యాలపై ఫర్మానాలేయ్యలేదు. ఆంధ్రవిజ్ఞానవిభేదముపై గోలపెట్టలేదు [illegible] సములో ఉప్పుకారము చుటకై నందగిరిగారు కల్పించుకొన్నదీ కుతర్కము.

"మీరు తెలంగాణము వాండ్లుకదా మీరు మహాసభను తెలంగాణా సభ అనండి" అని ప్రభుత్వంవారికి స్ఫురించని నిర్బంధాలు సూచించుచున్నారు గోలకొండవారని మరొక ఆక్షేపణ. కాని ఆక్షేపణల వ్యాసములోనే ప్రభుత్వమువారికి స్ఫురించనివి చాలా వ్రాసినారు. నేను పైనసూచించిన కారణముచేతనే అనగా గోలకొండవారు ఆంధ్రశబ్దద్వేషులు కానందునయీ భ్రమ అనవసరమైనట్టిది.

మొత్తముపై ఒక్క విషయముమాత్రము నందగిరిగారి వ్యాసములో స్ఫురించుచున్నది వారివ్యాసం పూర్తిగా చదివినతర్వాత గోలకొండవారు ఆంధ్రులకు గొప్ప అపకారముచేయుచున్నారనియు, ఆంధ్రులందరిని తెలంగాలు చేసి వీరికివారిని చేసి "జోహుకుం" అనిపించి తుదకు యేడిపించుచున్నారనియు తోచును. ఇక నందగిరి వేంకటరావుగారా ప్రత్యాంధ్రునికి నడుముచుట్టు కత్తులుకట్టించి "వొళ్లు" పులకలచే జలదరింపజేసి "కృంగుతోన్న ప్రాణాలను" ఏకొదమ్మున పైకిలేపి, ఎదుట ఎవ్వరు కనబడకున్నను గాలితోనైన యుద్ధము చేయుటకై అభినవ "డాన్ క్విక్సోటు లను" తయారుచేయుచున్నారా యేమి అని దిగ్భ్రమకల్గించక మానరు. లేకుండిన ఒకశబ్దముపై కొంపగూలి మీదపడినట్లు ఆవేశము పొంది ఉన్నవిలేనివి కల్పనలు చేసికొని "ఆత్మసాకవారికవిత్వం కొంత మాసైత్యం కొంత" అన్నసామెతకు లక్ష్యమగుచు తమకలమును అంతజోరుగా అంతదూరముగా విసరవ అవసరము లేకుండెను.

మలేరియా రోగము

శ్రీ హైదరాబాద్ ఆయుర్వేద వైద్యసంఘపు సప్తమ సాధారణ సమావేశము. కార్యాలయమగు శ్రీ నివాసా యుర్వేదా శ్రమమున ౨౨-౫-౩౬వ తారీఖున డాక్టరు. శివరాజ శివవల్లభ డి. ఏ. వి. యమ్. ఏ. పి. యస్ గారి అధ్యక్షతను జరిగెను.

ప్రార్థనానంతరమున ప్రథమోపన్యాసకులగు వైద్యభాస్కర, పి. వి. వరదాచార్యులుగారు మలేరియావలనకలుగు ఉపద్రవములు. ఆంగ్లాయుర్వేదసిద్ధాంతముల ననుసరించి మలేరియా యెట్లు వ్యాపించునదియు, ఈవ్యాధిని శోధనకు పరిశుభ్రతయొక్క అవశ్యకత, ఆయుర్వేద సిద్ధాంతముననుసరించి మలేరియా విషపరమాణుజన్యమనియు,మలేరియాయందలి భేదములు,విషమజ్వరముల యందంతర్భవించు విధము మున్నగు ననేకాంశములను బాగుగ చర్చించుచు గంభీరముగా నుపన్యసించిరి. పిమ్మట డాక్టరు తండాళ నరసింహామూర్తి యల్. యం. పి. గారు ఆంగ్ల సిద్ధాంతముననుసరించి మలేరియాను కలిగించు క్రిములు వాటిభేదములు అవి యెట్టిపరిస్థితియందీవ్యాధిని కలిగించునది ఈవ్యాధియందలి ఉపద్రవములు, చాతుర్థికాది జ్వరములు యెట్లు కలుగునది మున్నగువిషయములను శ్రోతలకు తేటతెల్లమగునటుల బాగుగ నుపన్యసించిరి. అధ్యక్షులవారు ఈ యిద్దరి ఉపన్యాసములను కొనియాడుచు, మలేరియాయందు క్వినైను దాని ప్రభావమునుగురించి ముచ్చటించుచు క్వినైనువలన మలేరియా అంతరించినను మరికొన్ని వ్యాధులు కలుగుననియు దానికన్న ఆయుర్వేదమునందలి కరంజాదివటి, సుదర్శన చూర్ణము, గుడూచక్వాథము దశమూలములు, పంచతిక్తపానకము మున్నగునవి వ్యాధినినివారించుటయేగాక పిమ్మటనెట్టివ్యాధులను కలిగించక బలారోగ్యములను చేకూర్చుననియు నుడివిరి. అధునికవైద్యులు పేర్లనుమార్చి ఆంగ్లేయౌషధములను వాడుట అయుక్తమనియు ఆయుర్వేదమున ఆంగ్లేయ వైద్యులు సహితము మెచ్చుకొనతగినఔషధములు అనేకములు కలవనియునుడివిరి. కార్యదర్శిగారి కృతజ్ఞతాపూర్వక వందనములతో సభముగిసెను.



జగద్గురు శంకరాచార్యుల వారి యాత్ర

మ. ఘ. వ. ప్రభువుగారి అనుమతిలేనిది ఆచార్యులవారి ఏనుగలు నగరము లోనికి రాకూడదు

హైదరాబాదు: ౮ ఆమ

జగద్గురు శంకరాచార్యులవారు ఉత్తరహిందుస్థానము యాత్రచేయుటకై తమ సృజ్జనులు ఏనుగులు, వెలకల పరికరములు మొదలగువాటితో ౨౬ అమర్దాదునకు ఈనగరము దయచేయగలరని తెలియుచున్నది. కాని వారి ఏనుగులుమాత్రము ప్రభువుగారి ఆజ్ఞలేనిది నగరము చేరుటకు వీలుపడదట.

అసత్యవార్త ఖండనము

హైదరాబాదు: ౮ ఆమ

"హైన్సెఅఫ్ ఇండియా" పత్రికలో ౯ జూలై ౧౯౩౬ తేదీన "హైదరాబాదు దొంగనోట్లు అనే శీర్షక క్రింద ఒక వార్త వెలిగినా కొనములు. దొంగనోట్లు చేయువారు అట్టినోట్లను నిజమైననోట్లలో చేర్చి ఇంపీరియల్ బ్యాంకు రఘునాథమల్ బ్యాంకులలో రెండుమూడు సంవత్సరములనుండి వాడబడుచున్నా"రని వ్రాయబడియుండెను. కాని విచారణచే పైసమాచారము అసత్యమని తెలిసినది.

బందోబస్తు మదద్గారు నాయంకు ప్రభుత్వ ఆర్థిక శాఖనుండి అప్పు

మదద్గారు నాజం బందోబస్తుఆగు మౌల్వీ మహమ్మదు అబ్దుల్లా హెచ్. సి. యస్. గారు మోటరు కొనుటకొరకు అప్పుకోరిరి. ఆర్థికమంత్రియగు రైటు ఆనరబుల్ నవాబ్ సర్ అక్బర్ హైదరిగారు మాల్గుజారి సెక్రటరీగారువ్రాసిన ప్రకారము ౧౧౦౦ రూప్యములు మంజూరిచేయుచు మోటరుకొరకు భీమా ఖేదరలు ఇన్స్యూరెన్సు కంపెనిలో భీమాచేయుటకు నిబంధన చేసిరి.

బాలికలకున్నతపాఠశాల హైదరాబాదు నారాయణగూడ

[illegible] శ్రీమతీ ... శాలకు ... మహాబూబునగర్ ... గార్లు ... తమ ... వెల ... సంవత్సరము ... రూ ౧౦౦ ఓకసంవత్సరసహాయము పాఠశాలకు విరాళముగా దయచేసిరి. ... పోషకులు ... మమ్మున్నారు. వీరి అభిమానము ప్రశంసనీయము.


పాఠశాల ౧వ ... ౧౯౩౬ నుండి వేసవికాలపు సెలవుల తరువాత తెరవబడినది. ... విద్యార్థినుల ... జరిగినవి. పాఠములు జరుగుచున్నవి. ... బాలికల వసతిగృహము కూడ తెరవబడినది. జిల్లాలనుండి వచ్చి చేర ముద్దేశించువారు త్వరపడవలెను.

సంపాదక ... కార్యదర్శులను శ్రీయుత ... గారు మందిర నిర్మాణనిధికి రూ ౧౬ చందమునకు ... పంపించియున్నారు. కృతజ్ఞత స్వీకరింపబడినది.

శ్రీయుత వెంకట నరసింహారావుగారు దేశముఖు ... [జిల్లా కరీంనగరము] సిరిసిల్ల ఆంధ్రమహాసభా సంవత్సరమున వాగ్దానమొసగిన రూ ౧౦౦ విరాళమును దయతో పంపించియున్నారు. కమిటీపక్షమున కృతజ్ఞత సూచింపబడినది.

శ్రీ శ్రీ శ్రీ జటప్రోలు మహారాణిగారు మందిరనిర్మాణనిధికి రూ ౧౦౦౦ దయతో పంపించినారు, బ్యాంకులో జమకట్టబడినది.

శ్రీ రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారు పాఠశాలకు ఏడు డెస్కులు దయచేసిరి. శ్రీయుత పింగిలి కోదండరామరెడ్డిగారు దేశముఖు శ్రోత్త్రైవృత్తిటను నొసగి తోడ్పడిరి.



గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ ఆషాఢ శు॥3

సోమవారము

బాలవివాహములు

శ్రీయుత హరవిలాసశారదాగారి బాల్యవివాహ నిషేధశాసనమును కంటకముగ నెంచు బ్రిటిషిండియాలోని పూర్వాచారాభినివేశులకు ఆశాసనము వర్తించనట్టియు, గావింటి బాలవివాహనిషేధశాసనము ఏదిగాని లేనట్టియు సంస్థానముల సరిహద్దుప్రాంతములు ఆశ్రయమగుటలో ఆశ్చర్యమేమియు లేదు. ఇతర సంస్థానములమాట తటుచుగ తెలియుటలేదుగాని, మన సంస్థానములో మాత్రము పెండ్లిండ్లఋతువు వచ్చెనరకి బెజవాడనుండి హైద్రాబాదుకు వచ్చు రైలుమార్గమునకు సమీపమున ఎఱ్ఱుపాలెము, పరిటాల ప్రాంతములో ఎక్కడ చూచినను ఈ బ్రిటిషిండియావారలు చేయు బాలవివాహములచే 'నిత్యమంగళములు పచ్చతోరణములు' కానిపించుచుండుట అందరికిని తెలిసినవిషయమే. ఒక్కొక్కసారి ఒక్కచోటనే ఒక్కరోజే నాలుగైదు పెండ్లిండ్లకంటె హెచ్చుగాకూడ జరిగినట్లు వినియున్నాము.

ఈవిధముగ ఆఋతువులో పెండ్లిండ్ల ఒత్తిడిచే ఆప్రాంతమందు గ్రామముల లోపలువురు ఇండ్లకిరాయలవలనను, మఱికొందరు ఆప్రాంతముల పరిస్థితులనెఱిగినవారలు క్రొత్తగావచ్చు పెండ్లివారలకు కావలసిన సౌకర్యములను చేయుటవలనను లాభములను సంపాదించినట్లును తెలిసియున్నది. శారదాశాసనమునకు పూర్వము ఎవరికంటబడనట్లు ఉండిన గ్రామములిపుడు ఈవిధముగ యాత్రాస్థలములవలె అయినవి. ఒకచిత్రమేమన, కొందరుస్థానికులు క్రొత్తగావచ్చిన ఆపెండ్లిండ్లవారలకు 'లేనిపోని' శాసనములబెదర్లుపెట్టి లంచములను సంపాదించినట్లును వినియున్నాము. ఇట్లుజరిగినది వాస్తవమో కాదోగాని, ఇటుగుటను మాత్రము అవకాశముగలదు... జనులీమాట చెప్పుకొని వినోదించుచున్నారు. ఈరీతిగ ప్రతిసంవత్సరము అధికముగా ఈప్రాంతములలో జరుగుపెండ్లిండ్లు, ఒకవిశేషముగా మనరాష్ట్రజనులదృష్టినాకర్షించినవి. కాని ఈపెండ్లిండ్లనుగూర్చిన దోషము జనులదృష్టిని, నైతికముగచూచిన, ఆకర్షించవలసినంతగా ఆకర్షించి యుండలేదు.

ఈఅవసరమును ఇదేసమయమున ఈపత్రికయొక్క గతసంచికలో మన (నిజాంరాష్ట్ర) ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శులు "నిజాంరాష్ట్రము బాల్యవివాహములు" అను విషయమై గావించిన ప్రకటన తీర్చుచున్నది. విచారకరమేమన, నాలుగుపేండ్లలో ఒకచిన్న గ్రామము [ఎఱ్ఱుపాలెము]లో జరిగిన మొత్తము ४०० వివాహములలో ३२౬ వివాహములను అగ్రవర్ణీయులని తలచబడు బ్రాహ్మణవైశ్యులు పంచుకొని, ఏమియు ఎఱుగని విద్యావిహీనులకు, మనఆంధ్ర స్థాయిసంఘ కార్యదర్శులమాటలలో "బాలవితంతువులసంఖ్య"ను హెచ్చు చేయుటయందు అగ్రగణ్యులగుచున్నారు. నాలుగేండ్లలంకెలను విమర్శించి చెప్పిన మఱియొక ముఖ్యాంశముకూడ గమనించదగినది. జరిగిన వివాహములలో క్రమక్రమముగా అంతకంతకు తక్కువవయస్సుగల బాలికలు ఎఱ్ఱుపాలెం బాలవివాహక్షేత్రము నలంకరించిరి; ఈదోషమునకు తోడ్పడిన దోషము స్థానికులకు అంటినది.

బాల వివాహములు ఏవిధముగ దోషములో మరల ఇపుడు వర్ణించుట చర్విత చర్వణమగును. మన నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభవారు ఇంతవరకును జరిగిన నాలుగు సమావేశములలోను బాలవివాహములు చేయరాదని తీర్మానించియున్నారు. నాల్గవ సమావేశములో బాలికల వివాహ యోగ్యవయస్సును శారదా శాసనములోకంటె రెండేండ్లు హెచ్చించిరి. మఱియొకవంక పూర్వాచారాభినివేశులు ఆయుర్వేదశాస్త్రము చెప్పిన నిషేధము, అనుభవములో కనబడు బాలవితంతు సంఖ్యాభివృద్ధి మున్నగు దుష్ఫలితములు ఎంత ప్రతికూలములుగ నున్నను, ఆచారబద్ధములైనవను కారణముచేతను, కొన్ని స్మృతులలోగూడ నిబద్ధములైనవను కారణముచేతను బాలవివాహములయందలి పట్టుదలను వీడకుండుటయే గాక, బాలవివాహ ప్రతికూలురపై ఆగ్రహముచెందుచున్నారు.

అట్టి మొండిపట్టుగల వారల హృదయములను కరగించు యత్నము సందిగ్ధఫలము, కనుక ఆప్రయత్నములో ఎక్కువకాలము వ్యర్థపడుటకంటె ఇతరవిధముల యత్నించుటమేలు. రెండవది శాసనపద్ధతి. అధికసంఖ్యాకప్రజలకు ప్రభుత్వమును ఉత్తరవాదిగ జేయు విధానము లేనప్పుడు, సంస్కరణాభిముఖుల సంఖ్య ఎక్కువైనంత మాత్రాన బాలవివాహనిషేధ శాసనమును ప్రభుత్వముచే చేయించుట ఏవిధమునైననేమి ప్రభుత్వములో ఎక్కువమాట చెల్లుబడిగల పూర్వాచారాభినివేశుల ప్రతికూల ప్రయత్నములమధ్య దుష్కరము. ఈ రెండుమార్గములు నట్లుపోగా, ఇకమనము సంస్కరణ ప్రతికూలుర జోలికిపోక ప్రాచ్య పాశ్చాత్య నాగరకతల సమ్మేళనముచే నేర్పడిన హేతుప్రధాన వాతావరణములో ఎదిగి ఇప్పుడిప్పుడే వికసించుచున్న యువకుల హృదయములను సులువుగ ఆవర్జించవచ్చును. ఈయువకులే సిరిసిల్ల ఆంధ్రమహాసభను శారదా శాసనముకంటె రెండడుగులు ముందుకు లాగినది.

అట్టి బాలయువకులందరును తాము యుక్తవయస్సురాని బాలికలను పెండ్లిచేసికొనమని పట్టుపట్టినచో సనాతనులేగాక వారి పితృపితామహులుకూడ లొంగకతప్పదు. కాబట్టి క్రియ ప్రధానమైనచో, కీటుకంతయు విద్యనభ్యసించుచున్న బాల యువకులచేతులలోనే యున్నది. పట్టుబట్టుటకు ప్రారంభించినచో, బాల యువకుల పట్టు మాన్ప బ్రహ్మతరముగాదు. ఈ రహస్యమును తెలిసికొని ఆంధ్ర మహాసభ నాయకులు యువకులందరిని బాల వివాహ ప్రతికూలురజేసి, పైజెప్పిన పట్టుపట్టునట్లు చేయుటకు వెంటనే గట్టి ఏర్పాట్లు చేయదగును.

వివాహయోగ్యవయస్సు వచ్చుచున్న ప్రతిబాలునికిని చదువుకొనుచున్న వారలకేగాక తదితరులకును, సకాలమున బాల వివాహ దోషములను బోధించి, వారలు యుక్తవయస్సు రాకముందు తాము వివాహము చేసుకొనమనియు, తర్వాతగూడ యుక్తవయస్సురాని కన్యకలను వివాహము చేసికొనమనియు పట్టుబట్టునట్లు చేయుటకు శ్రద్ధవహించు ఒక సంతతజాగరూకమగు స్థిరమైన సంఘముయొక్క అవసరము ఎంతేని గలదు.

రెండవ మునూరుకాపు మహాసభ, ఆహ్వానసంఘము

[అధ్యక్షులు] పోన్నాల రాజయ్యగారు. [ఉపాధ్యక్షులు] తోట అప్పయ్యగారు, అల్లాడి పాపయ్యగారు, పద్మా ముకుందయ్యగారు తుంగా రామన్నగారు. [కార్యదర్శి] అల్లాడి నాగయ్యగారు. [సహాయ కార్యదర్శి] వరా వెంకయ్యగారు. [సభ్యులు] దావం నరసింలుగారు, నారాల కొమారస్వామి, పోతని బాలయ్యగారు దసం కొచయ్యగారు, బీరం నరసింహస్వామిగారు, సూదం రాజయ్యగారు, గుడికందుల రాజన్నగారు, గొల్లపల్లి మంకయ్యగారు కంచర్ల నారాయణ స్వామిగారు, పిల్లి నరసింలుగారు, పగుడాల నారాయణస్వామిగారు, వెంగలి అంతయ్యగారు, బోజ్జం నరసింలుగారు, యెర్రం శీతారాంలుగారు, చెక్రపు వెంకయ్యగారు, పోశెటి రాజయ్యగారు, పోలుశెట్టి బుచ్చన్నగారు, ఢబునై రామన్నగారు మాదాసు క్రిష్ణయ్యగారు, డాక్టరు తులా కనకసుందరంగారు, కందుకూరి మల్లన్నగారు. పరుశె వెంకటస్వామిగారు, బొంతపల్లి దుర్గయ్యగారు.

ఉద్గీరులో న్యాయస్థాన నిర్మాణము

ఉద్గీరులో న్యాయస్థానము భవననిర్మాణమునకై శామీరాతువారి బరావర్దుప్రకారం రూపాయలు మంజూరి చేయబడినవి.

ఆంధ్రగ్రంథాలయములకు విజ్ఞప్తి

నిజామురాష్ట్రము ఆంధ్రోద్యమ మారంభమైననాటినుండి జిల్లాలలో పలుతావుల గ్రంథాలయములు స్థాపింపబడియుండెను. అట్టిసంస్థల సంఖ్య వందకు మించియుండెను, కాని వానిలో ననేకములు తరువాత పనిచేసినట్లు కనుపడలేదు. కొన్ని నడుమ ఆగిపోయి, మరల నిర్మింపబడినవి. దీనిని తగువిధమున పరిశీలించి, సరిగా పనిచేయునట్లు సహాయ పడుటకు, ఒక ప్రచారకుడై యుండుటవలన సాధ్యముకాలేదు.

ఇప్పుడు ఏర్పడుచున్న జిల్లాసంఘముల పక్షమున ప్రచారకు లేర్పడినపిమ్మట ఏజిల్లాలోని గ్రంథాలయములను ఆజిల్లావారు పరిశీలించి సక్రమపద్ధతిన పనిచేయించుట జరుగగలదు. దానికింకను కొంతకాలము పట్టగలదు. కనుక ప్రస్తుతము స్థాయిసంఘ పక్షమున, ప్రతి గ్రంథాలయ కార్యనిర్వాహకులను కోరునదేమనగా దయచేసి వారు తమతమ గ్రంథాలయమును గురించి ఈక్రిందనున్న విధమున వివరములను మాకు తెలిపెదరుగాక!

ఇట్టివివరముల నొక్కచోజేర్చి ముందు సరియైన పట్టికను సిద్ధముచేయవలసి యుండును. కనుక ఈకార్యమున గ్రంథాలయ కార్యనిర్వాహకులు బాగుగా శ్రద్ధవహింతురని నమ్ముచున్నాము.

౧ గ్రంథాలయము పేరు,
౨. గ్రామము, తాలూకా, జిల్లా.
౩. స్థాపనయైన తారీఖు
౪. ఎన్నిగ్రంథములున్నవి?
౫. ఏపత్రికలు వచ్చుచున్న?
౬. స్వంతగృహము ఉన్నదా? లేనిచో గ్రంథాలయము ఎచ్చట నుంచబడినది?
౭. సంవత్సరమునకు వచ్చు ఆదాయము, వ్యయము ఎంత
౮. కార్యదర్శి పేరేమి? వారి వృత్తియేమి?
౯. నిలువద్రవ్యమున్నదా? ఎంత?
౧౦. ఇతర విశేషములు.

ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యాలయము త్రూపు బజారు హైద్రాబాదు (దక్కన్) (౧౯౧౦/౧౦ B) — సురవరము ప్రతాప రెడ్డి, మందుముల రామచంద్రరావు, కార్యదర్శులు.

బోధన్ దువ్వంతాలూకాదారుకు భవనము

బోధన్ దువ్వం తాలుక్దారుగారికి గృహనిర్మాణమునకై ౨౦,౦౦౦ రూప్యములు మంజూరుచేయబడినవి.

సైనిక వైద్యాలయమునకు ప్రభుత్వపు గ్రాంటు

ప్రధానమంత్రి మహారాజా బహదరుగారు డిచ్‌పల్లిలో సైనికవైద్యాలయముకొరకై లోకలుఫండులోనుండి ౪౪౦,౦౦౦-౦-౦లు ఫర్మానుద్వారా మంజూరు దయచేయించిరి

బజారు ధరలు

దడువైరామనుగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౧౬-౯-౧౩౪౪ ఫ. ఆదివారము

		పల్లా 1కి రు. అ. పై
ఖర్శి గోధుమలు	,,	౧౫-౧౭
గోధుమలు శెలాల్యా మొ॥	,,	౧౩౫-౧౪
బియ్యముదొడ్డవి క్రొ॥ మొ॥	,,	౧౧-౧౩
,, సానకరాలు క్రొత్తవి	,,	౧౪-౧౪౧
,, సానకరాలు పాతవి	,,	౧౬-౧౭౫
,, కాశిపిచోడీలు	,,	౧౭౫-౧౯
,,క్రిబిసాంబారులుకొత్తవి	,,	౧౬౧-౧౬౨
,,రామసాగరాలుకొత్తవి	,,	౧౪౧-౧౪౫౨
,, డిటో పా॥	,,	౧౪౫-౧౪౫
,, పిచోడీలు	,,	౧౭-౨౭
,, అమర్ సర్ సన్నబియ్యం	,,	౩౫-౪౦
,, మోతిచూరు బియ్యం	,,	౩౪-౩౫
కందులు పెద్దవి	,,	౯-౯
కందిపప్పు పెద్దవి	,,	౧౩౫-౧౩౫
పచ్చపెసలు	,,	౯౫-౧౦
పెసరపప్పు	,,	౧౫-౧౬
నల్లపెసలు	.	౭-౭౫
మినుములు	,,	౯-౯౧
మినప పప్పు	,,	౧౫-౧౫౧
ఉలవలు	,,	౬౫-౬౫
జొన్నలు	,,	౮౫-౯౫
శిరి సెనగలు	,,	౧౨౧-౧౨౫
సెనగలు కొత్తవి	,,	౧౦౫౨-౧౧
వుప్పు	,,	౧౧౫-౧౨
తవుడు	,,	౨౫-౩
పత్తిగింజలు	,,	౬-౭
అలచందలు	,,	౮౫-౯౧
అనుములు	,,	౬౫-౭
బటానాలు	,,	౮-౮౫
తెల్లనువ్వులు	,,	౧౮-౨౩
బెల్లము	,,	౮౫-౯
ఎఱ్ఱ చక్కెర	,,	౧౫-౧౭
తెల్ల చక్కెర	,,	౧౦౫-౧౧
[illegible]నగ చిన్నవి	,,	౧౯-౧౯౫
	.	౧౧-౧౨
[illegible]యలు		౧౮-౨౦
[illegible]డు క్రొ॥ మొ॥		౨౦౫-౨౧౧
12సేర్లకు మొదలు		౪-౪౫
,, 40 సేర్లకు		౪౨-౪౨
వుల్లిగడ్డ	పల్లా 1కి	౪౫-౫౧
యెల్లిగడ్డ	,	౨౫౨-౨౫
వేరుసెనగనూనె 12 సే॥		౪౧-౪౧౨
చింతపండు పాతది		౧౦-౧౨
గడ్డినువ్వులు		౧౨-౧౩
బైదలు	పల్లా ౧కి	౬-౭
లంకలు		౯౧-౯౧౨
లంకపప్పు		౧౦౫-౧౧
లంకపిండి		౧౧౫-౧౨
ధనియాలు	మణికిశేర౬	౧౫-౧౫౨
మెంతులు మ॥		౨౫-౨౫౨
సాంపు	శే॥ ౪౦	౧౦-౧౦౨
అనుదాలు		౧౪౧-౧౪౫
కొర్రలు తెల్లవి	,,	౯౫-౧౦
కుసుమలు		౯౫-౯౫౨
వోమ	,,	౧౨-౧౫
ఆవాలు	,,	౨౧-౨౨
వెండి	౧౦౦ తు॥	౫౮౫-౫౯
బంగారము	తు ౧కి	౪౧-౪౧౫
పవరను	,,	౨౬౫౨

శ్రీరత్నలక్ష్మీదేవీప్రతిష్ఠలో నొక విచిత్ర సంఘటనము

(శ్రోత్రియుడు)

శ్రీజటప్రోలుసంస్థానరాణీ సురభివేంకట రత్నమాంబగారు తమపరిపాలనంబున ప్రజోపయోగంబులగు పెక్కుపనులను నేర్పరచుటయే గాక దేవభూసురక్షితిత్వగనై నూతనదేవాలయంబుల నిర్మించియు, శిథిలాలయంబులం బునరుద్ధరించియు, దూరాగమన భూసురపండిత వంశపులిసుచిఇరిత సన్మానించియు, యశోరేఖ నవిషయము పత్రికాముఖంబున సాతకలోక మెరుగును.

శ్రీవారు కొల్లాపురమున, శ్రీరామాలయంబునను, శ్రీవేంకటేశ్వరాలయంబునను, ఉత్సవనిత్యాపనిశ్వల చేయుటయే గాక, శ్రీశింగపట్టణ పుణ్యక్షేత్రమున శ్రీనృసింహస్వామి దేవాలయమున కెదురుగనున్న రత్నగిరిపై కొన్నిశతాబ్దములకుపూర్వము అసంపూర్తిగా నిర్మింపబడిన ముక్కాలుభాగము భూగర్భమున నణగియున్న దేవ్యాలయమును పునరుద్ధరించి అందు శ్రీమహాలక్ష్మీదేవి విగ్రహమును ప్రతిష్ఠింపజేసిరి.

రత్నగిరి యుత్తరదిశనగల శ్రీనృసింహసాగరమును భీదరైతులకొఱకు సహాకారిగా నుండునాగున వేలనేలు వెచ్చించి శ్రీవారు చక్కనివుగమ్మలను చేయించుచుండుట ప్రజలమహాద్భాగ్యము.

ఈరత్నగిరిపై శ్రీవారిచే పునరుద్ధరింపబడిన దేవ్యాలయద్వార బంధముపై శ్రీలక్ష్మీదేవి విగ్రహము చెక్కబడియుండుటచేతను రత్నగిరికి లక్ష్మీదేవిగుట్టయను వ్యవహారమాముండుటవల్లను, గుట్టకుపశ్చిమదిశ క్రిందభాగమునంగల తూముకు లక్ష్మీదేవితూముఅను పేరుకలిగియుండుటనుబట్టియు, వేదవిదులు శ్రీలక్ష్మీదేవ్యాలయమనియే స్థిరీకరించిరి. అంతశ్రీవారు అరితేరినశిల్పిచే శ్రీమహాలక్ష్మీవిగ్రహమును చేయించి. యువసంవత్సర ఫాల్గుణశుద్ధద్వాదశీ సోమవారమున తమసమక్షమున ప్రతిష్ఠింపజేసి, "శ్రీరత్నలక్ష్మీదేవి" యను నామకరణముం గావించిరి.

ఈవిగ్రహప్రతిష్ఠ త్రైంత్రాగమ దీక్షననుసరించి ఫాల్గుణశుద్ధదశమీ సోమవారమున సదులగు ఋత్విజులచే సంకల్పము, గావింపబడి, నాటియాజ్ఞీకమంతయు జరుపబడెను

మరుదినము శ్రీలక్ష్మీదేవితూమునకు శ్రీవారు పరగాఁ బ్రాహ్మణ సువాసినీబృందసహితముగా విగ్రహమునుగొనిపోయి సక్రమముగా స్నపనాదికార్యముల నిర్వర్తింపజేసిరి తదుపరివిగ్రహమును యాగశాలా మంటప సమీపమునకు తెచ్చునరికి, అమాయికురాలును, మితభిక్షిణియునగు నొకబ్రాహ్మణవాసినిక రత్నలక్ష్మీదేవిఅవేశముపై నేరుగా శ్రీవారిని పమీపించి శ్రీవారిభక్తిమెచ్చితి నియు, సాత్వికాహార పసారము గానిచ్చినను తనకు తృప్తిపడలేదనియు జంతుబలినిచ్చినంగాని తనకు సంతృప్తికాదనియు సదర్పముగా తెలిపెను

అంతశ్రీవారు అమ్మా! తమరుదేవతలు, అహింసాప్రియులు సమస్తజీవరక్షణము తమధర్మమనమే అట్టియెడ తమరిట్లనుగా కోరుట వింతగానున్నది జనహింసయని మాంసాహారమునువర్జించి శాకాహారమునే గొనుచుంటిని కావున యెన్నిటెంకాయలుగాని, మరేవియుగాని సమర్పించుకొన సంసిద్ధను అని నుడివిరి అందుపై శ్రీదేవిగారు నేనెవరో? తెలియనా? శక్తిస్వరూపిణిని, నాకుజీవహింసయే ప్రియము, ముఖ్యము. జంతుబలినీయక నాకెంత సాత్వికాహారమొసంగినను తృప్తిపడజాలను మాటిమాటికి త్వరగాజంతుబలినీయుము. అని యెంతయు తొందరపెట్టగా రెండుమాటేళ్ళను బలియీయక తప్పదనికొని, అటులమ్మటకాంతించి ఆరాత్రి శ్రీరాణీగారి సముఖమున కుంకుమార్చనయు యేలదిటెంకాయలను తమకుసమర్పింపవలెనని కోరి, అందులకు శ్రీవారలంగీకరింప సంతసించి శాంతించెను.

అనంతరదినముదయము ఆదేవు వాసినిపై శ్రీదేవిఆవేశించి తమనిత్యపూజావిధానమును తగుపూజారుల నియమించి జరిపించుటకుగాను వాగ్దత్తమొనర్పుమట శ్రీవారిభక్తి ప్రపత్తుల నభినందించి వారికోర్కెలంతీర్చెదనని నుడివిరి. మఱియు ప్రతిష్ఠాసమయమున తమకు గొఱ్ఱెలబలినీయవలసినదిగా కోరిరి శ్రీవారు పూర్వోదితానుసారము తప్పనిసరిగా అంగీకరించి జరిపించిరి. జంతుబలిని ఆయావేళల సువాసినీమణి తదేకధ్యానమున తెప్పవేయకచూచి సంతృప్తిగొని శాంతించె. అటుపిమ్మట ఋత్విజుల మంత్రపఠనమునను మంగళవాద్యములు ప్రతిధ్వనింప ప్రేక్షకజనకరతాళములమధ్య శ్రీరత్నలక్ష్మీదేవి, స్థిరప్రతిష్ఠగావింపబడెను.

ఈమూడుదినములు బ్రాహ్మణసమారాధనయు అన్నప్రదానము జరిపించుటయేకాక యథోచితసంభావనాదులచే ఆశేషబ్రాహ్మణబృందమును పరితృప్తులఁగావించి దీవనలందిరి.

తదితరకొర్కెలతోపాటు శ్రీనృసింహస్వామివారి పూజారులనే తమపూజారులనుగా నియమించుటకును నిత్యారాధనా నైవేద్యాదులను వారివలన సవిధిగాజరిపించునట్లును శ్రీవారివలన వాగ్దత్తముఁగొని శాంతించిరి. శ్రీవారును మహోదారత్వమున శ్రీదేవినిత్య నైవేద్యారాధనాదికములకు దినమొకరూపాయిని శాశ్వతముగా నిచ్చుయేర్పాటుగావించుట ప్రశంసార్హము.

ఇంతటితో ప్రతిష్ఠముగిసినది. ఆవేశమనిననుం, దేవతాసాక్షాత్కారమనినను, విశ్వసింపనియిక్కాలమున నీసంఘటనమును నమ్మువారగుదనిరయోగియు. శాస్త్రవిషయముగాన యింతగా వివరింపవలసెను.

ఇయ్యది విశ్వసింపకుండుటకుఁగల కారణములతోపాటు నమ్ముటకుగూడ తగినకారణములుండకపోలేదు. ఆవేశములూనినది బ్రాహ్మణవంశసంజాత, అమాయిక, రాజపురోహితురాలు అంతమాత్రమనర్థమయంతయు సేవ్యనికారమున గలిగినదనుకొందమన్న గోరినకోర్కెయందు తనకుగాని తనవారలకుగాని లాభించునదేమియు గానరాదు. శ్రీస్వామివారి పూజారులనే తమపూజారులనుగా నియమింపకోరిరి. పైపూజారులకును, రాజపురోహితులకును నైనమ్యము. అందువలన తమపై విరుద్ధాభిప్రాయముగలవారికి లాభముగూర్చుట కీయను సహజముగా నంగీకరింతురా? మఱియు మాంసాహారులలోనే పెక్కురహింసంగనిన మాత్రమున వారుగలరు. బ్రాహ్మణజాతికిచెందనవారలు, తినకపోయినను. జీవులు వధింపబడుచుండఁజూచి సహింపఁగలరా?... పై వృత్తాంతమునుబట్టి దృష్టిలోనుప్పవేయక పొందవలసిన పథానంతరము ప్రత్యక్షాంతరంగము శాంతించుటవిస్మయము కొల్పెటిగాక వాస్తవములైనవనమ్మకము [illegible] అందయుగన్నవారంగాంచినవారు పలుకకమానరు.

ముఖ్యముగా నిట్టిప్రత్యక్ష నిదర్శనముగల దేవతావిగ్రహమును స్థాపించి హిందూధర్మమునన్ని విధముల కాపాడుచున్న శ్రీరాణీమణికిని, రాజకుటుంబమునకును. దీర్ఘాయురారోగ్య సకలభాగ్యంబులం బ్రసాదించి కాపాడుచుండుగాకయని భగవానుని ప్రార్థించుచుంటి.

—

గాకపోకలు

గోదావరిజిల్లా తాలుకాపాస్తవ్యులగు మొహమ్మదు ఖాసింఖాన్ సాహేబుగారు (బి. ఏ ఆనర్సు) ప్రభుత్వ ప్రకటనశాఖలో చేరియుండి తమ తాత్కాలికనిర్ణయకాలము గడచినందున ౪-౫ దినాలనాడు ఆశాఖనుండి అస్సలు ఉద్యోగికి పనినప్పజెప్పి వెడలిపోయినారు.

ఆర్కాటు శ్రీనివాసరావు మొదలియార్ జమీందారువారు (యస్టేటు రాజుపేట) వీరు యొండకాలమున జపానుమొదలైన దేశములజూచువాంఛనేగిరి తిరిగి ఈనెల ౯ వ తేదీన తిరిగి సికింద్రాబాదునకు జేరిరి.

తోటల అభివృద్ధి విద్యావిషయక ప్రయాణము

వ్యవసాయ శాఖోద్యోగియగు నవాబు హైదరుఆలీ మిర్జాఖాన్ సాహెబుగారు తోటల అభివృద్ధికి సంబంధించిన విద్యకొరకై వెళ్లుటకు వ్యవసాయశాఖా హార్టికల్చరిస్టుగారి సిఫారసు ననుసరించి ౧౫ అమర్దాదు ౧౩౫౫ ఫసలినుండి ఒకసంవత్సరము శలవు మంజూరుచేయబడినది. వీరు లక్నోలోనున్న శికిందర్ బాగుఅను తోటకు ౧౫ అమర్దాదు తేదిన వెళ్లెదరు.

హరిజనులలో మతమును మార్చుటకై ప్రచారము

హైద్రా: ౯ అమ

హైదరాబాదు మరియు సికింద్రాబాదుపట్టణములయొక్క ముఖ్యమైన భాగములలో హరిజనులను నివాసస్థానములలో మతము మార్చుకొనుటకై హరిజనులపక్షము నుండి ప్రచారము జరుగుచున్నట్లు తెలియుచున్నది. వీరలు హిందూధర్మమును వదలెదరా లేదా యని కేకలు వేయుచు తిరుగుచున్నారు.

గ్రంథ బహిష్కారము

హైద్రా: ౯ అమ

"ఇస్లామిబెహస్తుకి హకీకతు" మరియు "క్యా ఇస్లాం ప్రవర్తక్" అను రెండుగ్రంథములు మంత్రివర్గము (బాబెహుకూమతు) యొక్క అభిప్రాయానుసారము బహిష్కరింపబడినది గనుక నిజాంరాష్ట్రములో యెక్కడనైన ను సదరుపుస్తకములు వుంచుకొనగూడదు, అప్రకారము యెక్కడనైనను వున్నయెడల జప్తు చేయబడునని ఆజ్ఞయివ్వబడినట్లు తెలియుచున్నది

గ్రామ సమాచారములు

౪ వ పేజి తరువాయి

అర్చకత్వమునకై వివాదము

[విలేఖరి]

శ్రీపురం: ౯-౯-౧౩౪౭ఫ:—

పరిచయము

శ్రీపురము గ్రామము నాగరకర్నూలు తాలూకాకు సుమారు ౩ మైళ్లదూరమున కలదు. ఇచ్చట జనసంఖ్య ౭౦౦౦ కు పైగా ఉండును గృహసంఖ్య సుమారు ౫౦౦ ఉండును. అం శ్రీవైష్ణవగృహములును ౧౨ వైశ్యగృహములు యుండగా తదితర గృహములుకలవు.

పాఠశాల

ఒక ఇద్దరి పాఠశాలకలదు. అందు ఒక డే ఉపాధ్యాయుడు. బాలుర పాఠశాలయొక్క నియమితసంఖ్యకంటె యెక్కువమంది ఉండుటచే ఉపాధ్యాయులవారు లోకల్‌ఫండు ఖర్చుతో వేరే ఇద్దరుఉపాధ్యాయులను చేర్చవలెనని సంకల్పించి, వారు కృషిసల్పి కొన్నాళ్లకు కీర్తిశేషులగుటతో వారికృషివారితోనే విరమించబడెను.

దేవాలయము

ఈగ్రామమున ౧. శ్రీరంగనాయకస్వామి ౨. శ్రీలక్ష్మీ నృసింహస్వామి, ౩. రంగనాథకృత గోపస్వామి దేవాలయములు కలవు. శ్రీరంగ నాయకస్వాముల ఉత్సవారాధనలకొరకై ప్రభుత్వమువారినుండి సంవత్సరమునకు సుమారు మూడువందల వరుంబడి యుండెడిది. ఇపుడు అదిలేకున్నను గద్వాల, దోమకొండ, జటప్రోలు, వనపర్తి, ఆత్మకూరు, గోపాల్‌పేట మొదలగువారి సంస్థానములనుండి సం॥మునకు మూడునాలుగువందల రాబడియున్నందున అట్టిలోపము అంతగా అనుకొనతగినదికాదు.

అర్చకత్వమునకై వివాదము

ఆదాయముక్రింద ౫ శాశ్వతోత్సవము ...మగ దినములందు సేవలుజరుగును. ...నములపక్షమున శ్రీమాన్ రంగాచా...ను అర్చకత్వమునిర్వహించిరి. వారి ...తి వారివారసులులేనందున ఆఅర్చకత్వ...మ తమప్రియశిష్యులగు అతేరు నృసింహాచార్యులగారికి వచ్చునట్లు రిజిష్టరుచేయించి రంగాచార్యులవారుగతించిరి. నృసింహాచార్యులవారి నిమితశాఖవారుకూడ ఒప్పుకొనుటచేవారు ఇపుడుఅర్చకులు ఇట్లుండ ఈగ్రామములో గుల్లం యిండ్లశ్రీవైష్ణవులలో కొందరిపుడు రంగాచార్యులగారి వారసులని సర్కారులో వాదించుచున్నారు. ఇంతవరకు ఎక్కడికిపోయినను వారివాదము అంగీకరించబడినట్లు కానరానందున బాబేహుకూమతువరకు పోగలరని తెలియున్నది.

కావలెను

అనుభవముగలవారును, సమర్థులును, పరిచయముగలవారును హైదరాబాదు (దక్కన్) ఒక బ్రాంచిసెక్రటరీ ఉద్యోగమునకు కావలెను. స్వయముగా బ్రాంచి ఆఫీసుకే దరఖాస్తుచేయుడు.

బ్రాంచి ఆఫీసు, యంపైర్ ఆఫ్ ఇండియా లైఫు అస్యూరెన్సు కంపెని లిమిటెడ్

బదురుద్దీన్ బిల్డింగు

నిజాంషాహి రోడు

హైదరాబాదు దక్కన్

మహ్మదాబాదులో జమాబంది

[విలేఖరి]

మహబూబ్‌నగర్: ౧౦-౬-౪౭ఫ:—

మహమదాబాదు గ్రామము మహబూబ్‌నగర్ నుంచి ౧౮ మైళ్ల ౨ ఫర్లాంగులదూరమున నవాబుపేట సమీపమునయున్నది. ఈగ్రామముయొక్క జనసంఖ్య ౨౧౯౩ గృహసంఖ్య ౪౯౭ గ్రామములో పురుషుల ప్రాథమికపాఠశాలకలదు. ఇందులో ౧౫౦ మంది బాలురు మరియు ౭గురు ఉపాధ్యాయులు కలరు. యీవిధముగ తెనుగుబాలికల పాఠశాలలో ౩౫ మంది బాలికలు, తురకబాలికల పాఠశాలలో ౩౪ గురు బాలికలుకలరు. లోకలుఫండువారిచే కట్టబడి నచావిడిగలదు. సదరుసమీపమున పోలీసు అమీనుకచ్చేరికలదు. మహబూబ్‌నగర్ నుంచి యింతవరకు కిరాయమోటారు నడపబడుచున్నది. కాని కిరాయఅధికముగ వసూలుచేయుచున్నారని ప్రయాణీకుల నోటవినబడుచున్నది. గ్రామములో బాటలు బజారులు పరిశుభ్రము లేవు, ఇచ్చట దవాఖాన, జంగ్లాత్ అమీను కచ్చేరి, అబుకారి దారోగా ఆఫీసుకలవు. ఈసంవత్సరము తహశీలుజమాబంది అయినతరువాత, నాజీము జమాబందికొరకు మహబూబునగర్ నుంచి అవ్వల్ తాలూక్దారుసాహెబు యిచ్చటికి వచ్చియుండెను. వారిచ్చట ౫రోజులుండిరి.

అఖిలభారత లింగాయతి మహాసభ

పంద్రెండవ వార్షికోత్సవము

౭ అమర్దాదు

రాయచూరు ౘ ౨౭వ తేది ౧౩౪౭ తారీఖునరాత్రి ౪ గంటలకు యెక్స్‌ప్రెస్ బండిలో మిస్టరు కంబ్లిబొంబై రాజధాని విద్యాశాఖమంత్రిగారు దిగిరి. మరియు మహాబసవేశ్వరయ్య బళ్లారి లింగాయతు అధ్యక్షుడు రాయచూరులోదిగిరి. స్టేషనులో ప్రముఖులైన లింగాయతులయొక్క సమావేశము జరిగెను. మహమ్మదీయప్రముఖులుకూడా అందులోచేరియుండిరి విద్యాశాఖమంత్రియగు మిస్టరు కంబ్లిగారికి మహమ్మదీయుల తరఫున జబీరు మహమ్మదుసాహెబు సిద్దిఖీగారు పూలహారము వైచిరి. ఉదయమున ఫోటోతీయబడెను. మహాబసవేశ్వరయ్య, మిస్టరు కంబ్లి మిస్ కేసరి [అఖిలభారత మహిళామహాసభ] మరియు లింగాయతుస్వాములుబసవగౌడిగారి బంగళాలోనుండి బయలుదేరి పందిటికిచేరిరి. మధ్యాహ్నము ౨౪ గంటలనుండి అఖిలభారత లింగాయతు మహాసభయొక్క ౧౨వ వార్షికోత్సవము ప్రారంభమాయెను, ప్రథమమున దైవప్రార్థనాదులు జరిగిన తరువాత అవ్వల్ తాలూక్‌దారుగారైనను మాల్వీగులాంగౌసుఖాన్ సాహెబుగారికిన్ని పోలీసు మొహతిమీం సాహెబుగారికిన్ని కృతజ్ఞతావందనములు సమర్పింపబడెను. మిస్టరుకంబ్లిగారు సభకు అగ్రాసనాధిపతిగా నుండిరి. భారతదేశపు ప్రసిద్ధప్రదేశములనుండి ప్రసిద్ధులైన ప్రముఖులు వచ్చిచేరియుండిరి. ప్రసిద్ధులైన లింగాయతు స్త్రీలుకూడా చేరియుండిరి. సభలో ఉరుదు, కన్నడిము, మహారాష్ట్రము, మరియు ఇంగ్లీషుభాషలలో ఉపన్యాసములుజరిగెను. విశ్వవృత్తిజ్ఞానము మొదలగుఅభివృద్ధికరమగు విషయములనుగురించి తమయొక్క హక్కులనుగురించిన్ని, ఉపన్యాసములు జరిగియుండెను. అవసరమైయున తీర్మానములుజరిగినవెనుక సభముగిసెను.

మెకార్టినీగారు ...రాష్ట్రమునకు తిరిగివచ్చుటనిమిత్తము ౨౨౦ పౌనులు

నిజాంరాష్ట్ర ప్రధాన...ధిపతిఅయిన] మిస్టరు మెకార్టినీగారు నిరుపద్ర...కొరకై మహారాజాబహద్దరు ప్ర...గారు ౨౨౦ పౌను లండాప్రమంజూ...సియుంచిరి.


ZANDU Pharmaceutical

Works Ltd., P. O. Box 5513, Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానించబడినవి. అన్నిరకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారతదేశమంతటను బహుళముగా వాడబడుచున్నవి.

ద్రాక్షాసవము




నరములకు బలమిచ్చు రుచిగల పానీయము. శ్వాసకాసములకు బలమిచ్చి దగ్గు, ఆయాసము, మలబద్ధము తొలగించును. త్రాగుడుయొక్క అలవాటును తొలగించును.

౧౪ పౌను బి.జి. రు ౨-౦-౦

౧ పౌను బి. జి. రు ౧-౯-౦

౪ పౌను బి.జి. రు ౦-౧౪-౦

మలేరియా మిక్స్చర్



చలివిదుపు జ్వరములకు గొప్ప నివారిణి. కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును. (పన్నెండురోజులు గుణము వ్వగలదని గ్యారంటీ నిచ్చును.)

౧ బుడ్డి బి. జి. ౦—౧౩—౦

వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీజీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షమును వీర్యమునువృద్ధిపరచి బలమును, ఉత్సాహమునుకలుగజేయును. పథ్యములేనిమందు. క్షయ మొదలగువ్యాధులకు అద్భుత నివారిణి.

౧ పౌను బి.జి.రు. ౫-౦-౦; ౪ పౌను బి.జి. రు. ౨-౧౨-౦; ౦౹౦ పౌను బి. జి. రు. ౧-౯-౦

సోల్ ఏజంట్లు—డి. జె. పారెఖ్ అండుకో

జుమ్మామస్జిద్‌వద్ద, సికింద్రాబాదు (దక్కన్)

బ్రాంచి:—డి. జే. పారెఖ్ అండుకో.

సుల్తానుబజారు, హైదరాబాదు- దక్కన్

పాలిసీలు హాలీనాణెములో ఇవ్వబడును

స్టార్, పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణమునల్ల ...లాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన సరెండర్ విలువలు, గ్యారంటీచేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుము.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. అండ్ జి. అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, (మదరాసు)

బ్రాంచి:— హనుమకొండ (దక్కను)

పి. శ్రీనివాస. శాస్త్రి,

డివిజనల్ ఆర్గనైజర్:— చదువుకొన్న ఏజంట్లు కావలెను— నిజాంరాష్ట్రమునకు

మెదకులో హత్యాప్రయత్నము

[విలేఖరి]

మెదకు: ౧౩-౭-౪౫

కాలమానము

ఏవో రెండు వానలు కురిసినవి. విత్తనములు వేయబడుచున్నవి. ఇక్కడి చెర్వులలో "రాయపల్లి" యను పెద్ద చెర్వు [పది మైళ్లదూరమున నున్నది] నుండి నీరు నింపబడును. ఆ చెర్వు ఒక చిన్న వాగును అనకట్టబడినది,

పాఠశాలలు

వేసవి సెలవులకు మూయబడిన పాఠశాలలు తెరువబడినవి. ఇచట బాలురకు ఉన్మనియా ఉన్నత పాఠశాలయు, బాలికలకు ఉర్దు ప్రాథమిక పాఠశాలయు ప్రభుత్వమువారివి కలవు కాని హిందు బాలికలకు ప్రత్యేక పాఠశాల లేదు.

హత్యాప్రయత్నము

కొన్ని దినములాయెను. ఒక అరబ్బు మెదకులో బట్టిదుకాణము పెట్టుకొనియుండెను. నిన్నటి శుక్రవారము రాత్రి వానిపెండ్లి నిశ్చయింపబడెను. ఓ రాత్రి ముందు, రాత్రిసుమారు ౯ గం. ఆ అరబ్బు [త్రాగియుండనోపు] కూర్చొనియుండ, ఒక కోవు యువకుడు తోవనడచుచు, వానిని బీడినడిగును. అంత ఆరబ్బు త్రోల్లిపడి "నన్నా నీవు బీడియడుగునది" యని నడుములోనున్న జంబియాతో పొడిచెను. అకస్మాత్తుగా వచ్చినవిపత్తు తొలగింప జంబియా చేతిని పట్టుకొనెను. ఆ పెనుగులాటలో అరబ్బు కొన కొంత ఆరిబ్బుకు గీచుకపోయెను, కాని తుదకు జంబియా కోవు యువకుని గాయపరచినది. రక్షకశాఖవారు వానిని పట్టుకొనిరి. ఇదరు చికిత్సార్థము వైద్యాలయములో నుంచబడిరి.

పంచదార పరిశ్రమ

మొదటి పేజీ తరువాయి

యారగుచుండుటచేతను బెల్లము ఖరీదు పంచదార ఖరీదుకన్న చాలతక్కువగా నుండెను. ఇప్పుడన్ననో పంచదార ఖరీదు చాల తగ్గినది. పంచదారకు, బెల్లమునకు అట్టే తేడాలేదు. పంచదారవాడుక ఎక్కువగుచునే యున్నది. అందుచే ఇంకను కొన్ని ఫ్యాక్టరీలకు తావుగలదని నమ్మవచ్చును.

మనిషి ఒక్కింటికి వాడబడు పంచదార, బెల్లము

సంవత్సరము	పంచదార (పౌండ్లు)	బెల్లము (పౌండ్లు)
౧౯౨౩-౨౪	౪.౭	౧౬.౫
౧౯౨౪-౨౫	౫.౮	౧౧.౫
౧౯౨౫-౨౬	౮.౬	౧౪.౦
౧౯౨౬-౨౭	౬.౭	౧౫.౪
౧౯౨౭-౨౮	౭.౩	౧౫.౦
౧౯౨౮-౨౯	౭.౬	౧౧.౬
౧౯౨౯-౩౦	౮.౬	౧౧.౯
౧౯౩౦-౩౧	౭.౮	౧౪.౪
౧౯౩౧-౩౨	౬.౦	౧౭.౬
౧౯౩౨-౩౩	౫.౮	౨౦.౪

ఇంకను బెల్లము ఎక్కువగానే వాడబడుచున్నందున ఈ బెల్లమునకు జనులు పంచదార వాడుకలోనికి తీసుకొని రావచ్చును. దానివల్ల రైతులకుకూడ పనికొంత తగ్గించి ఎక్కువలాభము కూర్చును. కనుక ఇంకను చాల ఫ్యాక్టరీలకు తావుగలదని నమ్ముటకు ఆటంకములేదు.

ప్రారంభదశలో పన్నుభారము

ఇట్లు పువ్వులుపూచి కన్నులకు పండువగానుండు పరిశ్రమపై వడగళ్లవర్షము కురిసినట్లు ౧౯౩౪ సం॥ ఏప్రిలులో ప్రభుత్వమువారు ఎక్సయిజుపన్ను నొకదానిని విధించిరి. దేశములో తయారైన ఒక హండ్రెడువైటు పంచదారపై రూ. ౧-౫-౦ వంతున పన్నును విధించిరి. ఇట్లు వేసినచో ఇండియాలో చక్కెరచేయువారలు విపరీతముగా పంచదారను తయారుచేసి నష్టమును పొందకయుందురని ప్రభుత్వమువారు సలహానిచ్చిరి. కాని ఆ స్లైన్నటికిని కాదు. ఈ పన్ను మూలమున అనేకనష్టములు వాటిల్లును. పంచదారధర ఇంకా ఎక్కువగును. అందుచే పరిశ్రమకిచ్చిన రక్షణ తగ్గిపోవును. చక్కెర యంత్రములలోనుండి అపరిమితముగా వృథానష్టమవుచున్న మొలేససుకు ధర రావటములేదు. ఈ "మొలేసను" అమ్మకమువలన పరిశ్రమవారు మణుగు పంచదార ఖరీదును రూ. ౦-౧౦-౭ తగ్గింపగలరని ప్రభుత్వమువారు దుద్దేశించిరి. కాని సుమారు ౫ లక్షల టన్నుల "మొలేసను" ప్రతిసంవత్సరము వెలువడుచుండుటచే వాటిని ఉపయోగపరచుట ఏరికిని సాధ్యముకాకుండెను. ఎన్ని డిస్టిలరీసుకని ఎగుమతి చేయగలరు? ఇతరదేశములకు ఎగుమతిచేసిన నష్టమేగాని లాభమొక్కింతయు లేదు. వాటివల్ల వచ్చులాభమునకు బదులిప్పుడు వాటిని మరగుపరచుటకు, వాటిని పంపివేయుటకు డబ్బు ఖర్చుగుచున్నది. అందుచే పంచదారధర ఏమాత్రము తగ్గలేదు. పన్నును తీసివేయకున్న మనదేశపుపరిశ్రమ జావా చక్కెరతో పోటీచేయజాలదు. లేకున్న జావా చక్కెరమీద దిగుమతిపన్నుకూడ హెచ్చింపవలయును.

ఈ ఎక్సయిజు పన్నువేయుటకు ఇంకను కొంతకాలము పోయినబాగుండును. ఇప్పుడు క్రొత్తగా కట్టబడిన ఫ్యాక్టరీలకు దెబ్బతగులును. కాని సంస్థానములలో ఈ పన్ను లేనందున అక్కడ ఫ్యాక్టరీలుకట్టి పంచదార తయారుచేయు పరిశ్రమదారులకు చాలలాభము. వ్యవసాయదార్లకుకూడ ఈ పన్నువల్ల వచ్చునష్టము తగులకతప్పదు. ఎందుచేతనంటే, పంచదార ఖరీదును పట్టియే చెరకుఖరీదుకూడ కొంతవరకు నిర్ణయింపబడును. దేశములోని ఫ్యాక్టరీలకు పోటీ ఎక్కువగుటచేత ఈ పన్నును ఫ్యాక్టరీవారు ప్రజలవద్దనుండి రాబట్టుకోలేదు. ఇదిఅంతయు ప్రభుత్వమువారికి నచ్చలేదు. వారిఖజానాలు నింపుకొనుటే వారికి ముఖ్యకర్తవ్యము. ఏవేవో కొన్నిమార్పులనుగావించిరిగాని అవి ప్రజలకుగాని పరిశ్రమదారులకుగాని ఎంతమాత్రము అనుకూలమైనవి కావు.

—

తనమాతృభాషాజ్ఞానము కే
నిభారతీయుని
ఏతనవలెనా?
అతనని భారతీయుడని
చెప్పదగునా???

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాం రాష్ట్రపు ఎనిమిది
జిల్లాలలోని అంగళ్ళ
లో వ్యాపారాభివృద్ధికి
సాధనము? గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 11. | **Monday 22—6—1936** | **No. 13**

వర్ణాంతర వివాహములు సక్రమములు

వర్ణాశ్రమ వ్యవస్థపుట్టినది సంఘసౌష్ఠవముకొరకే

వ్యాసకర్త:

డాక్టర్ భగవాన్‌దాస్‌గారు

వర్ణాశ్రమధర్మములను నిర్ణయించుటలో అపారమైనలోకజ్ఞానము ప్రకృతిధర్మ పరిజ్ఞానము యిమిడియున్నది. మానవప్రకృతియొక్క సహజ మనస్తత్వ సూత్రముల ననుసరించియు ప్రాణికోటియొక్క 'ఆచార విహారాది వ్యాపార ధర్మ సూత్రముల ననుసరించియు అర్థిక శాస్త్ర సూత్రముల ననుసరించియు మానవజాత్యభ్యుదయ ధర్మసూత్రము ననుసరించియు విద్యాబోధనా విధానధర్మసూత్రముల ననుసరించియు, సర్వవిధముల యీ వర్ణాశ్రమ వ్యవస్థ్యముగా తగియున్నది. మనకు పూర్వులును పూజ్యులైన ఆర్యులు యీసాంఘిక విధానము నొక చక్రముని కట్టుబాటుగా సాంఘిక వ్యవహార చక్రముగా నిర్ణయించి యుండిరి అన్యనాగరికతయొక్క విశిష్టలక్షణమే యీవర్ణాశ్రమ విధానమని చెప్పవలసియున్నది. ఈ సాంఘిక విధాన చక్రమును అనుసరించుటవల్ల ఎట్టువంటి అనాగరిక జాతియైనను వర్ధిల్లి నిరంతర వికాసమును పొందుచుండగలదు. భారతదేశమందేగాక, ప్రపంచమందుగల మరేరాజ్యములోనైనను ప్రజలు యీవర్ణాశ్రమవిధాన చక్రమునే యనుసరించుటవల్ల హిందూసంఘ సంప్రదాయమునే

*　　*　　*

జన్మఫలితము కర్మఫలితము

సహజసిద్ధంగా మానవులకు కలిగె సామర్థ్యలక్షణములను చిత్తవృత్తులను కొన్నియుండు ననేమాటఅందరును అంగీకరించియున్నారు ఆధునికశాస్త్రజ్ఞులుకూడ అంగీకరించియున్నారు. అనువంశికమైన వంశపరంపరానుగతమైన స్వభావలక్షణములుకొన్ని సహజసిద్ధముగానుండును. అట్టి స్వభావాతిశయములనుబట్టియే కులవృత్తులను మరింతసమర్థతతో నిర్వహించుచుందురుగనుక యీకులవృత్తులు వంశపారంపర్యముగా స్థిరముగా ఏర్పడుటవల్లనే ఆయావృత్తులయందు వారికి ప్రతిభాసామర్థ్యము లెక్కువ సహజముగా సులభముగా వికసించి పెంపొందకలవుకొని. కర్మకారణముచేత ఎవడైనను స్వయంకృషి సాధకమువల్ల అన్యకులవృత్తివ్యాపారములయందభిరుచిగలిగి ప్రవేశించుకొవచ్చును ఒక్క తండ్రికి జన్మించిన నలుగురుబిడ్డలు నాలుగువిధములైన ప్రకృతులు కలవారైయుండుట కూడ అసంభవంకాదు. కారణమేమనగా సృష్టియు ఒక్క పరమాత్మస్వరూపము భిన్నరూపము భిన్నత్వమును చెందియున్నది. ఏకత్వమునందే భిన్నత్వముకూడకలదు. చాతుర్వర్ణములు భిన్నప్రవృత్తులుకలవైనను సంఘమునకుసమానాంగములై ఒక్కటే చైతన్యభావముతో ప్రవర్తించుచున్నవి

*　　*　　*

ఆర్థిక సిద్ధాంత రహస్యము

సంఘములోనివారందరును ఒక్కటే వృత్తి నవలంబించేయెడల, అవృత్తిలో అందరికిని తగినంత జీవనోపాధి లభింపదు. పోటాపోటీలు స్పర్ధలుఎక్కువగును. అందువల్ల అన్నివృత్తులను పోటాపోటీలును లేకుండ సమవికాసమును చెందుటకైగూడ వర్ణభేదవ్యవస్థ ఏర్పాటుచేయబడును. ఈవ్యవస్థపై చెప్పిన అర్థికశాస్త్రపరమార్థము ననుసరించి ఏర్పాటుచేయబడెను. ఇ యీవృత్తులు కులవృత్తులై వంశానుగతములై యుండుటవల్ల ఆయావృత్తి వ్యాపారములయందు సహజప్రావీణ్యము పెంపొందును. వృత్తి వ్యాపారములు మరింత తేజోవికాసముతో తో పెంపొందగలవు. ఒకరవలంబించినవృత్తి నింకొకరుఅవలంబించుటకు వీలు లేకుండ చేసినప్పుడు దేశైశ్వర్యముకూడ సమముగా విభాగింపబడుచుండగలదు, వర్ణవ్యవస్థలోనున్న అర్థికరహస్యమిదియే.

*　　*　　*

సంఘ సమ వికాసము

సాంఘికాభ్యుదయ శాస్త్రము ననుసరించి పరిశీలించినప్పటికిని వర్ణవ్యవస్థ దివ్యముగా పనిచేయును. దేశమంతయును క్షత్రియమయము కాజాలదు. బ్రాహ్మణ మతాధికారమునకు లోబడియుండదు. వర్తకశిఖామణుల ఐశ్వర్య ప్రాబల్యమే సర్వాధికారము వహింపజాలదు. కార్మికులకట్టులకు సంఘమెప్పుడును జంకుచు లొంగిలోబడియుండజాలదు. అన్ని వర్ణముల వారికిని సమానాధికారప్రాబల్యమేర్పడి యీ సమానాధికారము సమన్వయింపబడి పరస్పరాశ్రయమై వృద్ధినొందుచుండెగలదు. ఒకవర్ణమువల్ల ఇంకొకవర్ణము పీడింపబడజాలదు.

విద్యావిధానధర్మముల ననుసరించి చూచినప్పటికిని ప్రజలకందరకును ఉత్తమశాస్త్రజ్ఞానము అక్కరలేదు ఉత్తమవిద్యాభిరుచిగలవారికి శాస్త్రపరిశోధనలుచేయగలరు తక్కినవారు సామాన్య లోకజ్ఞానముకలిగి పౌరధర్మముల నెరింగి తమతమవృత్తులయందు ప్రావీణ్యముగడింపవలయును. అదియునుగాక, ఎవ్వనివృత్తియందు సహజాభిప్రాయముగలదో అవృత్తియందే వానిని సుశిక్షితునిగాజేయవలెను ఈసిద్ధాంతము ననుసరించి చూచినను వర్ణభేదము దివ్యముగానే యున్నది

ఉత్తమజాతి లక్షణవికాసము మానవసంఘములో కలుగవలెనని కోరినప్పటికిని సరిసమానమైన అభిమానులు, అభిజాత్యలక్షణము లు. శుచిశుభ్రతలు సమానాశయములుకలవారే పరస్పర వివాహసంబంధములను చేసికొనవలెను. అట్టివారే సహపంక్తిభోజనములను చేయుచు పొత్తు కుదిరియుండవలెను. అట్టి సంబంధ బాంధవ్యమువల్లనే మానవజాతి మరింత వికాసాభి వృద్ధి చెందుచుండగలదు. ఉత్తమ జాతి వికాసము నభిలషించినను వర్ణభేదమే ప్రశస్తమైనపద్ధతిగా కన్పించును. ఇటువంటి జాతీయాభ్యుదయ సూత్రము ననుసరించియు సంఘసౌలభ్య సౌకర్యములనుద్దేశించియు,బహువిధముల శ్రేయస్కరమైన వర్ణవ్యవస్థ మన పూర్వులచేనుద్దేశింపబడి అమలుపరచబడెను. ప్రతి కులమునకును ఒక్కొక్క ప్రత్యేకజీవనోపాధి స్థిరగాఏర్పడియుండుటవల్ల వృత్తులకొరకై వెతకులాడుచుండ నక్కరలేదు. సంఘములోని తదితరులకొక భారముగానుండనక్కరలేదు.

వర్ణవిభేదము ఆశ్రమధర్మము

ఈవిధముగా ఆర్యులు సంఘమునందు వర్ణవిభేదమును, ఆశ్రమధర్మమును ఏర్పరచిరి. ఈ వర్ణాశ్రమధర్మములను అనుసరించుటవల్లనే మానవకోటియంతయును సక్రమముగా వర్ధిల్లగలదనియు అభ్యుదయ పరంపరాభివృద్ధి నందగలదనియు లోకమునకుబోధించిరి. భారతదేశములో నివసించుచుండిన వేర్వేరు తెగలవారందరును, యీవర్ణాశ్రమ సంప్రదాయమును అనుసరించుటవల్లనే ఆర్యులనాగరికత సంస్కార విజ్ఞానమును పొందినవారైరి నేటికికూడ హిందూసంఘముయొక్క విశిష్టలక్షణము వర్ణాశ్రమ ధర్మమేయైయున్నది. మార్వాడీలుగాని, మధ్యదేశీయులుగాని, బెంగాలీలుగాని, మద్రాసీలుగాని, గుజరాతీలుగాని, బలిద్వీపవాసులుగాని, ఎవరైననూసరే హిందూసంప్రదాయము ననుసరించి బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులనెడి వర్ణభేదమునుఅమలుపరచియున్నారు. వైష్ణవులేగాని, శాక్తేయులేగాని తదితరశాఖలవారేగాని వీరందరును. వర్ణాశ్రమధర్మములనుమాత్రము సర్వేసర్వత్ర శిరసావహించుచున్నారు ఏ భాష మాట్లాడువారైనను, ఏజాతివారైనను ఏ మతమువారైనను ఏదేశమువారైనను వర్ణాశ్రమ ధర్మముల ననుసరించుటవల్లనే సాంఘికవిధానము సవ్యముగా సాగుచుండగలదు.

*　　*　　*

ఇంగ్లాండులోకూడ. ప్రభువులు సామంతులనియు యాచకులనియు, సాధారణజనులనియు కొన్నివర్గములుగా ప్రజలు విభజింపబడియున్నారు. కుగాళప్రకారముగాకూడ ఇట్టి విభజన కన్పించుచునేయున్నది.

హిందూమతమనేది ఒక్కవిధమైనసంస్కారసిద్ధాంతము ననుసరించియుండేదికాదు, హిందూమతంలో ఉత్తమవేదాంత తత్వసూత్రములు చేరియున్నవి. మూఢ దేవతారాధనలును హిందూమతములో చేరియున్నవి. అందువల్ల హిందూమతము సకలవిధ సంస్కార సంకలితమైన మహాసాగరమువలె నున్నది. హిందూమతము అనెడిపేరుగాని, హిందూసంఘమనెడి వ్యవహారశబ్దప్రయోగముగాని స్మృతులకాలమునాడెప్పుడును ప్రయోగమునందులేదు. ప్రాచీనగ్రంథములయందు "హిందూ" శబ్దము గన్పించదు అప్పుడు "మానవ" "నర", "మనుష" సంఘ మనేమాటలే గ్రంథములందుప్రయోగింపబడెను. ఆకాలములో మానవకోటి కంతకును వర్తించెడి ధర్మసూత్రములనే ఋషులు నిర్వచించిరి. ఆర్యులనియు తద్భిన్నమైనవారు అనార్యులనియు వృషలులనియు, మ్లేచ్ఛులనియు పిలువబడిరి. కొబట్టి ఋషులకాలములో నాగరికసంస్కారముకలవారొక వర్గముగాను, సంస్కారశూన్యులైన అనాగరికులందరును వేరొకవర్గముగాను భావింపబడిరి. వర్ణభేదమందు యీర్ష్యాహంకారములు వృద్ధిపొందిన నాటినుండియు హిందూశబ్దము అమలులోనికి వచ్చెను. వర్ణభేదపద్ధతినిబట్టి ఏ దేశములోని ఏజాతివారైనను సహజంగా సులభంగా సక్రమంగా వర్గీకరింపబడగలరు. వృత్తి ధర్మమునుబట్టి వర్ణవిభేదమును సులభంగా ఏర్పరచవచ్చును. ఇట్టివర్ణవ్యవస్థయొక్క మూలతత్వము నింతవిపులముగా విమర్శించినపిమ్మటనే నీచిత్తుచట్టమునుగూర్చి చెప్పవలసిన విశేషాంశములు సులభంగా చదువరులకు బోధపడగలదు.

*　　*　　*

అపభ్రంశము

ఇటువంటి యుత్తమ సత్ప్రయోజనముగల వర్ణవ్యవస్థ నేడు అపభ్రంశమైనది. ఆయా కులములవారుతమకుగలహక్కు స్వాతంత్ర్యముచలాయించుచు ఇమకులముయొక్క మర్యాదలకొరకే పాగులాడదొడగిరి ఇతరకులములవారియెడల తాము నిర్వర్తించవలసిన బాధ్యతలను జవాబుదారీలను నిర్వర్తింపక తప్పించుకొని తిరుగసాగిరి. ఏ కులమునకు ఎక్కువయనెడి యహంకారము హెచ్చినది. అన్ని కులములవారును సమిష్టిగానుండుటవల్లనే సంఘముపుష్టిగానుండి వివిధాంగములుకూడ వికాసము చెందుచుండగలవనే విషయమునుమరచి తమలోతాము న్యూనతాధిక్యతలను కల్పించుకొనసాగిరి. అందువల్లనే పరస్పరసద్భావము చెడినది. వివాహ బాంధవ్యములకు అపారమైన ప్రతిబంధకము లేర్పడినవి. అందువల్లనే నేడీచట్టమును అమలుపరచుటకు ప్రయత్నములు చేయవలసిన అగత్యము కలిగినది.

మున్నూరుకాపు నవయువకుల అంతరంగసభ

[విలేఖరి]

౧౨-౬-౩౬ శుక్రవారము సాయంకాలము ౬౹ గం॥కు శ్రీయుత సింగముసెట్టి వెంకటస్వామిగారి గృహమందు మున్నూరుకాపు నవయువకుల అంతరంగసభ సమావేశమయ్యెను. రాబోవు మున్నూరు మహాసభలో స్వచ్ఛంద సేవకులు-వారి కర్తవ్యములపై శ్రీయుతులు సురవరము ప్రతాపరెడ్డి, ఆంధ్రమహాసభ అధ్యక్షులగు మాడపాటి హనుమంతరావు, వడ్లకొండ నరసింహారావు, యమ్. నరసింగరావు గారుపన్యసించిరి. అనంతరము ఉపాహారంబుతో సభ ముగిసెను.

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.